క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం


వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నర్సేగౌడ్

అగళి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని మాజీ మంత్రి నర్సేగౌడ్ సూచించారు. మంగళవారం సాయంత్రం కోమరేపల్లి గ్రామంలో సర్పంచ్ భర్త రామన్న, ఎంపీటీసీ భర్త బసవరాజు , ఎంపీపీ భర్త కామరాజు నాయకులను కలిశారు. గ్రామస్థాయిలో సమష్టిగా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

దీపికను గెలిపించండి


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అత్త మామ

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్.దీపికను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని దీపిక అత్తమామ గోవిందరెడ్డి, రత్నమ్మ విజ్ఞప్తి చేశారు. హిందూపురం మండలం కిరికెర, బసవనపల్లి పంచాయతీ పరిధిలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దీపిక స్థానికంగానే ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందని ఫ్యాన్ గుర్తు ఓటేసి దీపికతో పాటు ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కురుబ సుబ్బు, ప్రశాంత్‌రెడ్డి పార్టీనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వోరుసులమ్మ జాతర


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ అభ్యరి బి.శాంతమ్మ , నాయకులు

హిందూపురం: హిందూపురం మండలం చౌళూరు పంచాయతీ కారుదుపల్లిలో ఈశ్వరుడు, వోరుసులమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి.శాంతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు చౌళూరు మధుమతి రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులను ఎత్తుకుని ఊరేగింపుగా తరలివచ్చి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు.

భక్తిశ్రద్ధలతో గంగ పూజ


గంగ పూజ నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ: స్థానిక నల్లరాళ్ల గంగమ్మదేవి గంగ పూజోత్సవం మంగళవారం సాయంత్రం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధాన అర్చకుడు రాజేశ్ స్వామి నేతృత్వంలో కలశాల్లోని గంగా జలాన్ని గంగమ్మదేవికి సమర్పించారు. అంతకు ముందు మహిళలు పూర్ణ కుంభ కలశాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరి పూజల్లో పాల్గొన్నారు.



చారిత్రక ప్రాంతం.. రాజకీయ చైతన్యం

- వక్క, తమలపాకు తోటలకు నిలయంగా 'మడకశిర'
- చింతపండు ఉత్పత్తిలో ప్రసిద్ధి
- విద్యా కేంద్రంగా మడకశిర
- ఆధ్యాత్మికంగానూ అభివృద్ధి

మడకశిర: నియోజకవర్గ కేంద్రమైన మడకశిర ఓ చారిత్రాక ప్రదేశం. రాజుల కాలం నాటి కోట బురుజులు, ద్వారాలు చరిత్రకు అద్దం పడతాయి. ప్రధానంగా మడకశిర కొండ పడుకున్న ఓ సింహంలా కనబడుతుంది. కొండపై నిర్మించిన సింగేమూతి మడకశిరకే ఓ ఐకాన్‌గా నిలిచింది. పూర్వం మడకశిరను మడకలపల్లిగా పిలిచేవారు. కాలక్రమేణా మడకశిరగా మారిందని చరిత్ర చెబుతోంది. కొండ ... పడుకున్న సింహంలా కనబడుతుండటంతో మడకశిరను సింహగిరి అని కూడా పిలిచేవారు. కాలక్రమేణా మడకలపల్లి మడకశిరకు మారినట్లు చరిత్ర చెబుతోంది. 1746లో మరాఠీ యోధుడు మురారీరావు మడకశిర కోటను స్వాధీనం చేసుకుని పాలించారు. ఆ తర్వాత 1762లో మురారీరావు నుంచి హైదర్‌అలీ మడకశిర కోటను స్వాధీనం చేసుకుని పాలన చేశారు. ఇలా మురారీరావు, హైదర్‌అలీలో మడకశిర కోటను ఎక్కువ కాలం పాలించినట్లు చరిత్ర చెబుతోంది.

2012లో మడకశిర నగర పంచాయతీ ఏర్పాటు

మడకశిర అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్నా కూడా మేజర్ గ్రామ పంచాయతీగానే ఉండేది. అయితే 2012లో మడకశిర మేజర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేశారు. 20 వార్డులతో నగర పంచాయతీగా ఏర్పడింది.

1967లో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా...


మడకశిర నియోజకవర్గం తొలిసారిగా 1967లో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారింది. ఆ తర్వాత 1972 వరకూ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగానే కొనసాగింది. అయితే 1978 నుంచి 2004 వరకూ జనరల్ నియోజకవర్గంగా మారింది. మళ్లీ 2009 నుంచి ప్రస్తుతం కూడా ఈ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా కొనసాగుతుండటం విశేషం.

మడకశిర నియోజకవర్గం ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు:	మొత్తం పురుష ఓటర్లు:	మొత్తం మహిళా ఓటర్లు:
2,11,074	1,06242	1,04831


భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం

నియోజకవర్గంలోని ప్రత్యేకతలు



- హేమావతిలో ప్రసిద్ధిగాంచిన సిద్ధేశ్వరస్వామి ఆలయం ఉంది. ఈఆలయంలో శివుడి విగ్రహం మనిషి ఆకారంలో ఉంటుంది. ప్రతి ఏడాది శివరాత్రి నుండి 7 రోజుల పాటు సిద్ధేశ్వరస్వామి జాతర మహోత్సవం జరుగుతుంది. పొరుగు రాష్ట్రాల భక్తులు లక్షలాది మంది తరలివచ్చి ఈజాతరలో పాల్గొంటారు.
- భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లేడుగుంట ఆంజనేయస్వామి ఆలయాలు చాలా ప్రసిద్ధిగాంచాయి. ఈ ఆలయాల పరిధిలో ప్రతి ఏడాది డిసెంబర్ నెలలో పెద్ద ఎత్తున జాతర మహోత్సవం జరుగుతుంది. ప్రధానంగా ఈ జాతరలో నిర్వహించే భూతప్పలు, జ్యోతుల ఉత్సవాలు ప్రధానమైనవి.
- చారిత్రాత్మక కేంద్రమైన రత్నగిరిలో వెలసిన కొల్లాపురమ్మ ఆలయం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. ప్రతి ఏడాది కొల్లాపురమ్మ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.
- ఈ నియోజకవర్గంలో మల్బరీ తోటల పెంపకంపై రైతులు ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారు.
- ఇక్కడ వక్క, తమలపాకు తోటలు అధికంగా ఉన్నాయి.
- చింతచెట్లు అధికంగా ఉండటంతో చింత పండు ఉత్పత్తి కూడా ఎక్కువగా ఉంటుంది.
- కర్ణాటక రాష్ట్రం పక్కనే ఉండటంతో ఎక్కువగా కన్నడ భాషను మాట్లాడుతారు.
- ఈ నియోజకవర్గంలో కొడికొండ – శిర జాతీయ రహదారి ప్రధానమైంది.
- ఇక్కడి ప్రజల ప్రధాన ఆహారం రాగిముద్ద.
- మడకశిరలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి.

నియోజకవర్గ సమాచారం

మొత్తం గ్రామ సచివాలయాలు:	70
మొత్తం వార్డు సచివాలయాలు:	06
మొత్తం రైతు భరోసా కేంద్రాలు:	71
అర్బన్ హెల్త్ సెంటర్:	01
పీహెచ్‌సీలు:	09
కమ్యూనిటీ హెల్త్ సెంటర్:	01
ఏరియా ఆస్పత్రి:	01
మొత్తం విలేజ్ హెల్త్ క్లినిక్‌లు:	65



ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు వీరే



మడకశిర: మడకశిర ఎస్సీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ బరిలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధానంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎస్ఎల్ ఈరలక్కప్ప, టీడీపీ అభ్యర్థిగా ఎంఎస్ రాజు, కాంగ్రెస్ అభ్యర్థిగా కే సుధాకర్ పోటీ చేస్తున్నారు. అలాగే బీఎస్పీ అభ్యర్థిగా ఇందివర్, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా హనుమంతరాజు, స్వతంత్ర అభ్యర్థులుగా కరినింగప్ప, గురుమూర్తి, ధనరాజు, పవిత్ర, కేరవీంద్ర, రాజన్న, లక్ష్మీనరసప్ప, జగన్నాథప్రసాద్ పోటీ చేస్తున్నారు.

మడకశిర నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి 2024 ఫిబ్రవరి 18 వరకు వివిధ పథకాలతో లబ్ధి ఇలా...

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లల్లో)
వైఎస్సార్ రైతు భరోసా	45,763	287.71
సున్నా వడ్డీ పంట రుణాలు	25,337	11.45
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	38,198	79.29
ఇన్‌పుట్‌సబ్సిడీ	937	1.04
వైఎస్సార్ పింఛన్‌కానుక	40,014	601.56
జగనన్న తోడు (రూరల్)	5,137	14.40
వైఎస్సార్ ఆసరా(రూరల్)	3,932	103.13
వైఎస్సార్ సున్నా వడ్డీ	5,492	29.62
(రూరల్, ఎస్‌హెచ్‌జీ)		
వైఎస్సార్ చేయూత (రూరల్)	21,565	146
వైఎస్సార్ బీమా పథకం	115	6.06
ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ		
రుణాలు	4,536	682.82
వైఎస్సార్ ఆసరా (అర్బన్)	4,295	11.78
వైఎస్సార్ సున్నా వడ్డీ		
(ఎస్‌హెచ్‌జీ,అర్బన్)	5,456	3.27
వైఎస్సార్ చేయూత (అర్బన్)	1,190	5.90
బ్యాంక్ లింకేజ్ రుణాలు		
(ఎస్‌హెచ్‌జీ, అర్బన్)	2,770	102.47
జగనన్న తోడు(అర్బన్)	577	2.79
ఆరోగ్యశ్రీ పథకం	6,884	3.91
జగనన్న అమ్మ ఒడి	23,365	133.83
జగనన్న విద్యా కానుక	23,069	8.80
వైఎస్సార్ నేతన్న నేస్తం	209	1.14
జగనన్న వసతి దీవెన	4,301	15.60
జగనన్న విద్యాదీవెన	4,536	30.12
జగనన్న చేదోడు	1,220	4.03
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	668	1.99
వైఎస్సార్ కాపు నేస్తం	784	4.39
మైనార్టీ సంక్షేమం	23	1.58
వైఎస్సార్ వాహన మిత్ర	267	1.06
ధూపదీప నైవేద్య పథకం	48	0.050
పేదలందరికీ ఇళ్ళ పథకం	909	3.43
మొత్తం	2,71,597	2,299.22

ప్రజా సంక్షేమమే మా లక్ష్యం


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

- ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

గుడిబండ: 'ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమ పాలన నిరంతరాయంగా కొనసాగాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే పట్టంకట్టండి' అని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజలను కోరారు. మండలంలోని హిరేతుర్పి, కరికెర, నాగేపల్లి, జీఎస్ తండా, దేవరహట్టి, పళారం, మందలపల్లి, సీసీ గిరి, బైరేపల్లి, పీసీ గిరి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాలనలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరేదన్నారు. జగనన్న అంటే నిజం, చంద్రబాబు అంటే మోసమన్నారు. జగనన్నకు సంపూర్ణ మద్దతిచ్చి ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పళారం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు సన్ననరసప్ప, హనుమంతప్ప, బెట్టప్ప, రంగస్వామి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, డైరెక్టర్ నేత్రావతి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్‌పర్సన్ హరీష్‌యాదవ్, , నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్, మండల జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, ఎంపీటీసీ సభ్యులు పాతలింగప్ప, నగేంద్ర, ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ గిరిధర్, బీసీ సెల్ అధ్యక్షుడు పాండు, సర్పంచులు జీబీ కరుణాకర్, సతీష్, అశ్వత్, రంగస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

చుట్టపు చూపుగా వచ్చే వాళ్లం కాదు

- స్థానికంగానే ఉండి ప్రజా సేవ చేస్తాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: 'హిందూపురం ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే ఇప్పుడున్న ఎమ్మెల్యే బాలకృష్ణలాగా చుట్టపుచూపుగా అలా వచ్చి ఇలా వెళ్లకుండా స్థానికంగానే ఉండి ప్రజలకు సేవ చేస్తాం' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని చెప్పారు. మంగళవారం పట్టణంలోని చిన్నమార్కెట్, మెయిన్ బజారులలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, వైఎస్సార్‌సీపీ నాయకులు చౌళూరు మధుమతిరెడ్డి తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటితో పాటు దుకాణాలు, వ్యాపార కేంద్రాల వద్దకు వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. దీపిక మాట్లాడుతూ ... ఇన్నాళ్లు ఎమ్మెల్యే ఎప్పుడొస్తాడా? అని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందని, ఒక్క అవకాశం వైఎస్సార్‌సీపీకి ఇస్తే స్థానికంగానే ఉంటూ పురం అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయుబ్, నాగేంద్రబాబు, మారుతీరెడ్డి, షాజియా, చిన్నమ్మ, మల్లికార్జున, షఫీ, ఇలియాజ్,రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కవిత, నాగమణి, ఖలీల్, అంజన్‌రెడ్డి, నాగరాజు, మహేష్, నాగభూషణరెడ్డి, బేరింగ్ మస్తాన్, శివ, చాందు తదితరులు పాల్గొన్నారు.


చిన్నమార్కెట్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టిఎస్.దీపిక, నాయకులు

హిందూపురాన్ని దేశం గుర్తించేలా చేస్తా

- స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద


మేనిఫెస్టో విడుదల చేస్తున్న పరిపూర్ణానంద స్వామి

హిందూపురం: తనను గెలిపిస్తే హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గాన్ని దేశం గుర్తించే విధంగా చేస్తానని స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానందస్వామి తెలిపారు. సప్తపది పేరుతో ఆయన రూపొందించిన మేనిఫెస్టోను మంగళవారం మీడియా సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పరిపూర్ణానందస్వామి మాట్లాడుతూ 1985లో ఎన్టీఆర్ కాషాయ వస్త్రం ధరించి హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సరిగ్గా 40 ఏళ్లకు అదే కాషాయవస్త్రంతో జీవించే తాను ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత దిగజారుడు రాజకీయ వ్యవస్థను చూస్తే విసుగొస్తోందన్నారు. నిస్వార్థ రాజకీయ నాయకులను తయారు చేయాలన్నదే తన సంకల్పమన్నారు. మంచి చేయడానికి వచ్చిన వారిని సైతం కుళ్లు రాజకీయాలతో అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా దైవసంకల్పంతో తాను స్వతంత్ర అభ్యర్థిగా అగ్గిపెట్టె గుర్తుతో ఎమ్మెల్యే స్థానానికి పోటీచేస్తున్నానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏడంచెల ప్రణాళిక (గణేష్ సరోవరం, వైద్యాలయం, విద్యాలయం, నేతన్నకు చేయూత, సుందరపురం–హిందూపురం, లేపాక్షి–కళలకు సాక్షి, నాలెడ్జ్ హబ్) సిద్ధం చేసుకున్నానన్నారు. అలాగే హిందూపురం ప్రగతి కోసం నవ సంకల్పాలు ప్రకటించారు. ఇంటింటికీ శివగంగ, నిష్పాక్షిక పాలన, వ్యాపారుల శ్రేయస్సు సహాయ భృతి, సద్భావన సభ, సంధ్యా గురుకులాలు, గోగ్రామం, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ నెలకొల్పాలన్నదే తన సంకల్పమన్నారు. తనను ఎన్నుకుంటే రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ప్రధాని మోదీ, అమిత్‌షా సహకారంతో హిందూపురాన్ని అభివృద్ధి చేసి తీరుతానని ప్రకటించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి


టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన దృశ్యం

మడకశిరరూరల్: మండల పరిధిలోని హారేసముద్రం, దొమ్మరహట్టికి చెందిన చిన్నవెంకటప్ప, కొల్లమ్మ, వెంకటేష్, సుజాత, కవిత, శ్రీనివాసులు, వెంకటరమణ, సుంకమ్మ, రాజమ్మ, బాల వెంకటేష్, మహాలక్ష్మీలు టీడీపీని వీడి మంగళవారం రాత్రి రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయన వారికి కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. న్యాయవాది అశ్వత్తనారాయణ, ఎంపీపీ కవిత, జేసీఎస్ కన్వీనర్ తిమ్మప్ప, నాయకులు హనుమంతు, నాగభూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- మండలంలోని సిద్దగిరి గ్రామంలో ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఆనందరంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప సమక్షంలో మైలారప్పతో పాటు పలువురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.
- మండలంలోని వైబీహళ్లి బీసీ కాలనీకి చెందిన రంగధామప్ప, కురుబ రమేష్, శివయ్య, శివలింగప్ప,చాకలి రంగధామప్ప,శీ నప్ప, రవి, నాగలింగతో పాటు10 కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా

అమరాపురం: మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామ పంచాయతీ ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ మంగళవారం తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈమేరకు ఎంపీడీఓ మునిస్వామికి రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మంజునాథ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరుపున ప్రచారం చేయడానికే ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు.

జగనన్న రుణం తీర్చుకుంటాం


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం: ఇంత వరకూ ఏ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులను పట్టించుకోలేదు. అలాంటిది సీఎం వైఎస్ జగన్ నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించారని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు నాగేంద్ర, గోపి, నాగరాజు అన్నారు. మంగళవారం హిందూపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి ఆ సంఘం నాయకులు తరలివచ్చి వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి దీపికను సన్మానించారు. వైఎస్సార్‌సీపీకి నాయీ బ్రాహ్మణులు మద్దతుగా నిలుస్తారన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం


రొళ్ల మండలం కాకిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కవిత


హెచ్‌డీ హళ్లిలో ప్రచారం చేస్తున్న మడకశిర ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు


మడకశిరలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి


ఛత్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, ఎంపీపీ కవిత


అమరాపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్

రొళ్ల: మండలంలోని కాకి పంచాయతీ పరిధిలోని కాకి, కాకిగొల్లహట్టి, అప్పేపల్లి, కె.బ్యాడిగెర, లక్కప్పనహళ్లి, ఎల్‌కే పల్లి వడ్రహట్టి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కవిత, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి, వైఎస్ ఎంపీపీ రత్నమ్మ మాట్లాడుతూ సంక్షేమ ప్రధాత జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

అగళి: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, ఈరలక్కప్పలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మడకశిర ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు ప్రజలను కోరారు. మండల పరిధిలోని హెచ్.డీ హళ్లి,గాయత్రీ కాలనీ, సుగాలి తండా ,ఇరిగేపల్లి గ్రామాల్లో మంగళవారం పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి కాలనీలోని చెందిన గోవిందరాజు, హనుమంతరాయప్ప, రమేష్, గంగ, నాగరాజు, రవి వైఎస్సార్‌సీపీలో చేరారు. సర్పంచ్ రామకృష్ణప్ప, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, ఎంపీపీ భర్త కామరాజు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దు కావడం ఖాయమని తెలిపారు. మంగళవారం పట్టణంలోని 9, 12వ వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

మడకశిరరూరల్: మండలంలోని ఆర్ అనంతపురం, ఛత్రం పంచాయతీల్లో మంగళవారం మహిళా నాయకురాలు వైసీ నందన ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలతో జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, ఎంపీపీ కవిత ప్రచారం చేశారు. సంక్షేమాభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

అమరాపురం: మండలంలోని హలుకూరు, అమరాపురం పంచాయతీ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం ముమ్మరం చేశాయి. మంగళవారం హలుకురులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గగన, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క , మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.